సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
శుక్రవారం, జూన్ 14, 2024
డిజిటల్


# ముందుమాటలో సీఎంగా కేసీఆర్!

## పాఠ్యపుస్తకాల పంపిణీలో గందరగోళం

- ముందుమాటలో మాజీ సీఎం కేసీఆర్,
- గత మంత్రులు, అధికారుల పేర్లు
- విద్యాశాఖ అధికారులపై
- మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ఆగ్రహం
- ఫిర్యాదుతో స్పందించిన
- పాఠశాల విద్యాశాఖ
- పాఠ్యపుస్తకాలను-వర్క్ బుక్స్‌ను
- వెనక్కు తీసుకునేందుకు ఆదేశాలు

3 లో






## లీగల్ అడ్వైజర్‌గా బొద్దుల రాజేష్

హ్యూమన్ రైట్స్ అండ్ అసోసియేషన్ లీగల్ అడ్వైజర్ గా న్యాయవాది బొద్దుల రాజేష్ నియామకం అయ్యారు. తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ చెందిన న్యాయవాది బొద్దుల రాజేష్ ను నియమించినట్లు సంస్థ నిర్వాహకులు గురువారం తెలిపారు. తన ఎన్నిక కోసం సహకరించిన ఎమ్మార్ న్యూస్ తెలుగు గుండారెడ్డి మల్లికార్జున్ రెడ్డి తోపాటు సంస్థ నిర్వాహకులకు న్యాయవాది బొద్దుల రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు.


- తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల)





## దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లు అందజేత

**తెలంగాణ ప్రభ (నర్సాపూర్) :** ఏప్రిల్ నెలలో హత్నూర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన దివ్యాంగులకు స్లాట్ బుక్ చేయించి సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన సదరం క్యాంపుకు తీసుకెళ్లిన వారిలో ఈరోజు సిరిపురం గ్రామానికి చెందిన సంగన్న గారి వీర గౌడ్ కు వికలాంగుల ధ్రువపత్రాలను సంగారెడ్డి జిల్లా భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు శివశంకర్ రావు అందజేశారు. ఏప్రిల్ నెలలో హత్నూర మండలంలో చేపట్టిన దివ్యాంగుల సదరం క్యాంపు 12 మందికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అందులో వివిధ గ్రామాలకు చెందిన 8 మందికి ఈరోజు ఇవ్వడం జరిగిందని అన్నారు. ధృవపత్రాలు పొందిన వారికి పెన్షన్ రావడం వల్ల వారికి ప్రతి నెల నెల మందుల ఖర్చులకోసం ఎవ్వరి పైన ఆధారపడకుండా వారే తెచ్చుకునే సౌలభ్యం లభించిందన్నారు. దివ్యాంగులకు సేవ చేయడం జీవితంలో ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు.వారు ఇచ్చే దీవెనలు, ఆశీస్సులు మరింత రెట్టింపుతో ముందుకు సాగడానికి ఉపయోగపడుతుందని. సిరిపురం మాజీ సర్పంచ్ మచ్చ నరేందర్ మాట్లాడుతూ దివ్యాంగుల కష్టాన్ని చూడలేక శివ శంకర్ రావు దృష్టికి తీసుకెళ్లగా వారు దగ్గరుండి సర్టిఫికెట్ ఇప్పించారన్నారు. శివ శంకర్ రావు కు వ్యాంగుల కుటుంబాలు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మచ్చ నరేందర్, వెంకట్ రెడ్డి, నరోత్తంరెడ్డి, నగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా అన్నపూర్ణ దేవాలయ వార్షికోత్సవం

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని పటేల్‌రోడ్‌లో వున్న అన్నపూర్ణాదేవి అమ్మవారి ఆలయ (69) వ వార్షికోత్సవం ఆలయ అర్చకులు సుంకేట శాంతమూర్తి అధ్వర్యంలో కన్నుల పండువగా జరిగింది. ముందుగా అమ్మవారికి పంచామృతాభిషేకాలు, అలంకరణ, పారాయణం, అనంతరం అఖండ హారతి తో ముగించారు. కార్యక్రమములో భాగంగా భక్తుల భజనలతో ఆ హాలు పరవశం చెందింది. మహిళలు అమ్మవారికి ఓడిబియ్యంను సమర్పించారు. ఈ కార్యక్రమములో జంగం ప్రసాద్, జి. కె కిషోర్, గట్ల శివ కుమార్, తనుగుల రాజశేఖర్, రాజు, రఘు తదితరులు.పాల్గొన్నారు ఆలయ నిర్వాహకులు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.

# ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** రాజన్న సిరిసిల్ల జిల్లా 108 అత్యవసర అంబులెన్స్ సేవల సిబ్బంది, మెడికల్ టెక్నీషియన్స్ వాహన పైలట్లకు శిక్షణ తరగతులను కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ హైదరాబాద్ నుండి వచ్చిన ప్రతినిధులు రవికుమార్, అరుణ్ కుమార్, సుమన్ లు సిపిఆర్ పై శిక్షణ, అత్యవసర సమయంలో అందించే ప్రాథమిక చికిత్సలు, గోల్డెన్ అవర్ లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వాహనాల మరమ్మత్తులు, కే ఎం పి ఎల్ తదితరాలపై శిక్షణ ఇచ్చారు కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం డి .పి .ఓ రవీందర్ గారు, మాట్లాడుతూ రాబోవు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, రోగుల నుండి సమాచారం అందుకున్న వెంటనే తక్షణమే స్పందించి వారిని దగ్గర్లోని ఆసుపత్రులకు చేర్చాలని, విధి నిర్వహణలో అప్రమత్తంగా



ఉంటూ ప్రజలకు మరింత మెరుగైన అత్యవసర వైద్య సేవలు అందించాలని సూచించారు, ఇట్టి కార్యక్రమంలో 108 ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ సలీం, సిరిసిల్ల జిల్లా 108 మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్, 108 సిబ్బంది పెద్ది శ్రీనివాస్, స్వాతి, లక్ష్మణ్, అనిల్ కుమార్, సాయి కృష్ణ, సతీష్, నీలేష్ చాణిక్య, శ్రీనివాస్, సత్తయ్య, శ్రీకాంత్, సంతోష్ కుమార్, ప్రశాంత్, మదన్ తదితరులు పాల్గొన్నారు.







## శక్తి స్వరూపిణి అమ్మవారికి ప్రత్యేక పూజలు

### ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** జగద్గిరిగుట్ట డివిజన్ సీసలబస్తి లోని శ్రీ జైదుర్గ నవదుర్గ ఆలయ మొదటి వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్యేలు వివేకానంద,అరికెపూడి గాంధీ ముఖ్య అతిథులుగా హాజరై ఆలయంలో చండీ హోమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శక్తి స్వరూపిణి అయిన జై దుర్గ నవదుర్గ అమ్మవారిని కొలవడం ద్వారా అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, కొలుకుల జైహింద్, పాపయ్య గౌడ్, విట్టల్ ముదిరాజ్, మెట్ల శీను, దాసు, అజ్రత్ అలీ, సాయిలు యాదవ్, విటల్, మహంకాళి, వెంకటేష్, బ్రహ్మచారి, భోగ రాజేష్, ఆంజనేయులు యాదవ్, రాయి రాజేష్, నరసింహారెడ్డి, నర్సింగ్ గౌడ్, లక్ష్మణ్, గణేష్, విగ్నేష్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

### బడి ఈడు పిల్లలను బడిలో చదివించే బాధ్యత మనందరిపై ఉంది : ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** దేశంలో, రాష్ట్రంలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించి, బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం" జూన్ 6 నుంచి జూన్ 19 వరకు కొనసాగుతుంది. ఇందులో భాగంగా గురువారం కోరుట్ల పట్టణంలోని ఎకిన్ పూర్ లో గల జిల్లా పరి షత్ హైస్కూల్ నందు ఇట్టి 'బడిబాట' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్కూల్ విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, నోట్ బుక్స్ ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలలో కన్న ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ప్రశాంతమైన వాతావరణం చక్కని క్రమశిక్షణ అలవడుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్‌కుమార్, జగిత్యాల అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాం బాబు, కోరుట్ల ఆర్డిఓ ఆనంద్ కుమార్, కోరుట్ల ఎంపీపీ తోట నారాయణ, కోరుట్ల మున్సి పల్ కమిషనర్ బట్టు తిరుపతి, కోరుట్ల ఎంఈఓ నరేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఏకీన్పూర్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# ముందుమాటలో సీఎంగా కేసీఆర్!

## పాఠ్యపుస్తకాల పంపిణీలో గందరగోళం

- ముందుమాటలో మాజీ సీఎం కేసీఆర్, గత మంత్రులు, అధికారుల పేర్లు
- విద్యాశాఖ అధికారులపై
- మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ఆగ్రహం
- ఫిర్యాదుతో స్పందించిన
- పాఠశాల విద్యాశాఖ
- పాఠ్యపుస్తకాలను-వర్క్ బుక్స్‌ను
- వెనక్కు తీసుకునేందుకు ఆదేశాలు



**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** ఒకటి నుంచి 10 వ తరగతి వరకు తెలుగు పాఠ్య పుస్తకాన్ని, వర్క్ బుక్‌లను విద్యార్థుల నుండి వెనక్కి తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. నిన్న స్కూళ్లు రీఓపెన్ కావడంతో.. విద్యార్థులకు ప్రభుత్వం పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసిన విషయం తెలిసిందే. ముందు మాటను మార్చకుండా విద్యాశాఖ ప్రింట్ చేయడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. ముందు మాటలో ముఖ్యమంత్రిగా కేసీఆర్, విద్యాశాఖ మంత్రిగా సబితా ఇంద్రా రెడ్డిల పేర్లు 2015లో విద్యాశాఖలో ఉన్న అధికారుల పేర్లు ప్రింట్ చేశారు.

దీంతో ముందు మాట చాప్టర్ వివాదం కావడంతో ఆ పుస్తకాలన్నింటిని వెనక్కి తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశం చేసింది. ఇప్పుడున్న సీఎం రేవంత్ రెడ్డి పేరు కాకుండా మాజీ సీఎం పేరును పుస్తకాల్లో ప్రస్తావించడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డి పేరు కాకుండా పాఠ్యపుస్తాకాలు ఎలా ముద్రిస్తారని సీరియస్ అయ్యారు. పిల్లలకు తప్పుదోవ పట్టించుటకే ఇలాంటివి చేస్తున్నారా? అంటూ మండిపడ్డారు. ఈ తప్పిదం ఎవరి వల్ల అయ్యిందనేది దర్యాప్తు చేస్తామని తెలిపారు. తొందరలోనే కొత్త పాఠ్య పుస్తకాలు ప్రింట్ చేసి పిల్లలకు పంచడం జరుగుతుందని అన్నారు. నారాయణ పేట జిల్లా విద్యార్థుల పాఠ్యపుస్తకాల పంపిణీలో గందరగోళం జరిగిందని మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ఆగ్రహం వ్యక్తం చేశారు. పుస్తకాల్లోని ముందుమాటలో మాజీ సీఎం కేసీఆర్, గత మంత్రులు, అధికారుల పేర్లు ఉండటం గుర్తించి విద్యాశాఖ అధికారులపై ఎమ్మెల్యే శ్రీహరి మండిపడ్డారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే శ్రీహరి ఫిర్యాదుతో పాఠశాల విద్యాశాఖ స్పందించింది. పాఠ్యపుస్తకాలని, వర్క్ బుక్స్ ను వెనక్కు తీసుకునేందుకు ఆదేశాలు జారీ చేశారు. త్వరలోనే కొత్త పాఠ్యపుస్తకాలు అందిస్తామని తెలిపింది.

## రేవంత్ రెడ్డి గారూ... చంద్రబాబును చూసి నేర్చుకోండి

**సబితా ఇంద్రారెడ్డి**



**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** తెలుగు పాఠ్యపుస్తకాల్లో కేసీఆర్ పేరు ఉంటే తప్పేమిటని తెలంగాణ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. పాఠ్యపుస్తకాల్లో కేసీఆర్ ఫొటో, గుర్తును తొలగించాలనే ఆలోచనను పక్కన పెట్టి పాలనపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆమె సూచించారు. పక్క రాష్ట్రం ఏపీలో జగన్ బొమ్మలతో కూడిన కిట్లను పిల్లలకు యథావిధిగా పంపిణీ చేయాలని నిర్ణయించారని తెలిపారు. ప్రజాధనం వృథా చేయవద్దని అధికారులకు ఆ రాష్ట్ర సీఎం చంద్రబాబు హుందాగా ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. చంద్రబాబును చూసి రేవంత్ రెడ్డి నేర్చుకోవాలని హితవు పలికారు.

తమిళనాడులోను స్టాలిన్ ముఖ్యమంత్రి కాగానే... జయలలిత ఫొటోతో ఉన్న పుస్తకాలు, బ్యాగ్స్‌ను యథావిధిగా విద్యార్థులకు ఇచ్చి హుందాతనాన్ని చాటుకున్నారన్నారు. మరి రేవంత్ రెడ్డి హుందాతనం ఎక్కడకు పోయిందని ప్రశ్నించారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు తెలుగు పాఠ్య పుస్తకాల్లో కేసీఆర్ పేరు ఉండడంతో ఆ పుస్తకాలను వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలపై సబిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు నెలలైనా పాలనపై దృష్టి పెట్టలేదని చెప్పడానికి ఈ వ్యవహారమే నిదర్శనమన్నారు.

విద్యార్థులకు ఇచ్చిన పుస్తకాల్లో కేసీఆర్ పేరు ఉందని.. బుక్స్ వెనక్కి తెప్పించడం, ఆ పేజీలను చించేయడం, ఆ పేజీలపై మరో పేజీని అతికించడం సమంజసమా? అని ప్రశ్నించారు. చించేసిన పేజీల వెనుక వందేమాతరం, జనగణమన, ప్రతిజ్ఞలు ఉన్నా పట్టదా? అని నిలదీశారు. కేసీఆర్ మీద కోపంతో జాతీయ గీతాన్ని అవమానిస్తారా? అని మండిపడ్డారు. పుస్తకాలు, యూనిఫామ్స్ ఆలస్యంగా అందించే సంస్కృతికి తాము ముగింపు పలికామన్నారు. ఈ ఏడాది పుస్తకాలతో పాటు బ్యాగ్స్ ఇవ్వాలని కేసీఆర్ ఆదేశించారని... దానిని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.



## మాజీ ఎమ్మెల్యేని కలిసిన ఐఎన్టీయూసీ కమిటీ సభ్యులు

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్, డి .పోచంపల్లి లోని ఆల్కాలిక్ మెటల్స్ కంపెనీ ఎంప్లాయిస్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి) నూతన కమిటీ అధ్యక్షులుగా ఎం.రాము గౌడ్, కంపెనీ అడ్వైసర్లుగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్‌రెడ్డిలను ఇటీవల ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గురువారం యూనియన్ అధ్యక్షుడు, కౌన్సిలర్ ఎం.రాము గౌడ్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు, కంపెనీ ఉద్యోగులు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత, కంపెనీ అడ్వైసర్ కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను మాజీ ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందించారు. కంపెనీ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూ, ఉద్యోగుల సంక్షేమం కొరకు యూనియన్ పని చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు కౌన్సిలర్ ఎం.రాము గౌడ్, ప్రధాన కార్యదర్శి శంకర్, కమిటీ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




## కాలం చెల్లిన మందుతో రోగి అవస్థ

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** వైద్యులు అందుబాటులో లేక రోగులకు వైద్య సేవలు అందక అవస్థలు పడుతున్నారు. ఇలాంటి ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోతంగల్ పీహెచ్‌సీ సెంటర్‌లో జరిగింది. పోతంగల్ మండలం హెగ్డోలి గ్రామానికి చెందిన శోభ ఆమె కూతురు శ్రిహిత షుగర్ టాబ్లెట్లు కోసం పోతంగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఐదు రాజుల క్రితం వెళ్లారు. డాక్టర్ అందుబాటులోకి లేకపోవడంతో హెల్త్ సూపర్ వైజర్ సాయికుమారి కాలంచెల్లిన మందులతో పాటు ఒక టాబ్లెట్ బదులు ఇంకో ట్యాబ్లెట్ ఇచ్చారన్నారు. విషయం తెలియక ఐదు రోజులుగా ట్యాబ్లెట్ వాడడంతో రోగి ఆరోగ్య పరిస్థితి ఆందోళనగా మారిందని తల్లీ శోభ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై హెల్త్ సూపర్వైజర్‌ను అడగగా ఫార్మాసిస్ట్ సమయానికి రాకపోవడం హడావిడిగా ఇచ్చినట్లు హెల్త్ సూపర్వైజర్ సాయికుమారి వివరణ ఇచ్చారు.

## నేడు కోటగిరిలో ఆరోగ్య మేళా

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని ఉదయం 9 గంటలకు పి. హెచ్. సి. సెంటర్ నందు ప్రత్యేక మహిళ వైద్యనిపులతో ఆరోగ్య మేళా నిర్వహించడం జరుగుతుందని మండల ఆరోగ్య విస్తీర్ణం అధికారి గోవర్ధన్ తెలిపారు. ఈ ఆరోగ్య మేళా శిబిరంలో జనరల్ సర్జన్, చిన్న పిల్లల వైద్యులతో ఉమ్మడి మండలాల లోని ప్రజలకు ఉచిత వైద్యం చేయడం జరుగుతుందన్నారు. ఈ ఆరోగ్యం మేళా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.


# రక్తదానం చేయండి.. ప్రాణదాతలుగా నిలవండి

## నేడు ప్రపంచ రక్తదాతల దినోత్సవం

విశ్వ వ్యాప్తంగా అన్ని దేశాల్లోని ప్రజలకు రక్త దానం విలువని తెలపాలనే ఉద్దేశంతో ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరము జూన్14న విశ్వవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు.ఈ రోజు రక్తదానం పై అవగాహన సదస్సులు,రక్తదానశిభిరాలు నిర్వహిస్తూ ఎక్కువసార్లు రక్తదానం చేసిన వారికి సన్మానాలు ఏర్పాటు చేస్తారు.

1901లో ఆస్ట్రేలియాకు చెందిన నోబెల్ బహుమతి విజేత "కార్ల్ లాండ్‌స్టీనర్" మొదటిసారిగా రక్తాన్ని వర్గీకరించారు. దీంతో ఆయన జయంతి అయిన జూన్ 14 ను ప్రపంచ రక్తదాతల దినోత్సవం గా జరుపుకుంటున్నారు. మొదటిసారిగా ఈ దినోత్సవాన్ని 2004లో విశ్వ వ్యాప్తంగా నిర్వహించారు.

ప్రమాదాల సమయంలో లేదా మరే ఇతర కారణంగా అయిన బాధితుల శరీరంలో తగినంతగా రక్తం లేకపోతే మరొకరి నుంచి నుంచి రక్తాన్ని ఎక్కిస్తుంటారు.ఇలా ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే విధానమే రక్తదానం. రక్తాన్ని తీసుకొనే వ్యక్తిని "గ్రహీత" అని,ఇచ్చే వ్యక్తిని "దాత" అని అంటారు.ప్రాణానికి ఆధారం రక్తం.అయితే ఈ రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడానికి లేదా మరో మార్గములో ఉత్పత్తి చేయడానికి వీలుకాదు.ప్రమాదాలు,వ్యాధులు లేక శస్త్ర చికిత్స కారణంగా రక్తాన్ని కోల్పోయిన వారికి రక్తం అవసరమవుతుంది. రోగులకు అవసరమైన రక్తాన్ని దాతల ద్వారా స్వచ్ఛందగా మాత్రమే స్వీకరించ గలుగుతారు.రక్తదాతలు ఎవరైనా రక్తాన్ని దానం చేసి, మరొకరి ప్రాణాలను కాపాడవచ్చు.రక్తం ఎప్పుడు అవసరానికి సరిపడక కొరత గానే ఉంటుంది.కొరతను నివారించేందుకు రక్తదానం పై అవగాహన కల్పిస్తూ,అపోహలను తొలగించవలసిన అవసరం ఎంతైనా ఉంది.




ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా దాదాపుగా 118 మిలియన్ల రక్తదానాలు జరుగుతున్నాయని,వీటిలో ఎక్కువగా అభివృద్ధి చెందిన దేశాల్లో నమోదు అవుతున్నాయని,ప్రతి 1000 లో 33 మంది రక్త దాతలు గా ఉండగా, పేద దేశాల్లో1000 మందికి 4 మాత్రమే చేస్తున్నారని సర్వేలు తెలుపుతున్నాయి.18 సంవత్సరాలు నుండి 55ఏళ్ల లోపు ఉండి శరీర బరువు 50 కిలోల పైన ఉండి,రక్తములో హిమోగ్లోబిన్ 12.5 గ్రాముల కంటే ఎక్కువ ఉన్న ఆరోగ్య వంతులైన వారు రక్తదానం చేయవచ్చు. రక్తదానం చేసేకార్యక్రమం దాదాపు 15 నిముషాల్లో ముగుస్తుంది. ఇంత తక్కువ సమయములో రక్తదానం చేసి ఇతరుల ప్రాణం కాపాడే అవకాశం ఉంది.

భారతదేశములో 2017-18 అంచనా ప్రకారం దాదాపు 13 మిలియన్ యూనిట్ల రక్తం అవసరం పడుతుందని కానీ వివిధ సంస్థలు మరియు వ్యక్తిగతంగా కలుపుకుంటే దాదాపు 11.5 మిలియన్ యూనిట్ల రక్తాన్ని సేకరిస్తున్నందున రక్త దాతల అవసరం ఎంతైనా ఉందని ఈ నివేదికల ద్వారా తేలింది.ప్రపంచ వ్యాప్తంగా 190 దేశాలలో 13,000 రక్తనిది కేంద్రాలద్వారా 100 మిలియన్ యూనిట్లకన్న ఎక్కువనే రక్తాన్ని స్వీకరిస్తున్నారు. రక్తదాతలలో దాదాపు 30 శాతం మంది మహిళలు ఉండడం గర్వకారణమే.రక్తం దానం చేయడానికి అన్ని రకాల అర్హతలు ఉన్నప్పటికీ అవగాహన లేక చాలా మంది రక్త దానం చేయడం లేదు."కొనడానికి లేనిది....తయారు చేయడానికి లేనిదే రక్తం" అని రక్తదానం చేయడం అన్ని రకాలుగా మంచిదని మనం విద్యార్థి దశలోనే చిన్నారులకు చెప్పడం, యువతకు ఆ వైపు అవగాహన కల్పించడం ద్వారా రక్తదాతలను పెంచవచ్చు.

ఆరోగ్యవంతుని శరీరంలో 5 నుండి 6 లీటర్ల రక్తం ఉంటుంది.300 నుండి 500 మిల్లిలిటర్ల రక్తాన్ని మాత్రమే ఒకసారి దానం చేస్తారు. ఈ దానం వల్ల శరీరంలో రక్తం కొరత ఏ మాత్రం ఏర్పడదు, పైగా ఈ మోతాదు రక్తం శరీరంలో 48 గంటల్లోనే తిరోగి ఉత్పత్తి అవుతుంది. ఒక వ్యక్తి ఆరోగ్యంగా ఉన్నన్ని రోజులు ఎప్పుడైనా, ఎక్కడైనా ప్రతి 3 నెలల తర్వాత ఒకసారి రక్త దానం చేయవచ్చు. దాతలు ఇచ్చిన రక్తం ప్రత్యేక పద్దతులలో 35 రోజుల వరకు నిలువ ఉంచే అవకాశం ఉంది.

రక్తదానం చేస్తే బలహీనపడి పోతారని, నీరసించిపోతారని,శ్రమతో కూడిన కష్టమైన పనులు చేసుకునే వారు ఇంతకుముందులా పనిచేసుకోలేరని, విపరీతమైన నొప్పి ఉంటుందని అపోహలు ఉన్నాయి. కానీ రక్తదానం తర్వాత ఎటువంటి బలహీనత గాని,అనారోగ్యం గాని,ఉండక ఎప్పటిలా ఆరోగ్యంగా ఉండి, యధావిధిగా అన్నిరకాల శ్రమతో కూడిన పనులు చక్కగా చేసుకోవచ్చు.

రక్తాన్ని గురించిన అధ్యయనాన్ని "హెమటాలజి" అంటారు.రక్తం ఒక ద్రవరూప కణజాలం.సగటు వ్యక్తిలో ఐదున్నర లీటర్ల రక్తం,రెండున్నర లక్షల కోట్ల ఎర్రరక్తకణాలు ఉంటాయి. మానవులలో రక్తం నాలుగు గ్రూపులుగా ఉంటుంది.A,B,AB,O.ప్రతి ఒక్కరు తమ రక్తం యొక్క గ్రూపును తెలుసుకొని ఉండడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేయడానికి సులభం అవుతుంది.నేడు అత్యవసర పరిస్థితుల్లో రక్తం దొరకక చనిపోయే పరిస్థితులు ఎదురవుతున్నాయి.ముఖ్యంగా యువకులకు అవగాహన కల్పించడం వల్ల కొందరి ప్రాణాలైనా కాపాడగలము. పేదవాడినుండి ధనికుడు వరకు అందరికీ అవసరమైన రక్తం కేవలం దాతలనుండి మాత్రమే లభిస్తుందని,దీనిని తయారుచేయడం సాధ్యం కాదని విస్తృత ప్రచారం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

మధుమేహము, తీవ్రరక్త పోటు, టి.బి, ఆస్తమా, మూర్ఛ, గుండెజబ్బులు, తీవ్ర ఎలర్జీ ఉన్నవారు రక్తదానం చేయడానికి అర్హులు కాదు. స్త్రీలు గర్భం దాల్చినపుడు, ప్రసవం తర్వాత 6 నెలల వరకు,బిడ్డలకు పాలిచ్చే సమయములో, టీకా వేసుకున్న వారు 3 వారాల వరకు, పచ్చ కామెర్లు లేనివారు స్వచ్ఛందంగా రక్తదానం చేసి మరొకరికి ప్రాణ దాతగా మారవచ్చు. రక్త దానం చేయండి.. ప్రాణ దాతలుగా మారండి.

గడప రఘుపతిరావు
రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత
+91 99634 99282
raghupatiraog@gmail.com



# విప్లవకారుడు చేగువేరా ఒక పోరాటచిహ్నం

## నేడు చేగువేరా జయంతి

గుండెల్లో దాగి ఉన్న నిప్పుతో, కళ్ళల్లో ధైర్యపు జ్యోతితో, అణగారిన ప్రజల కోసం, పోరాడిన విప్లవ వీరుడు చేగువేరా. అన్యాయానికి, అక్రమాలకు,దోపిడీకి, గురి అయిన వారి కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన విప్లవ యోధుడు చేగువేరా. ఆయన మాటలు ఒక శక్తి చేతలు ఒక స్ఫూర్తి అతని పేరు ఒక నినాదం. అతని జీవితం ఒక పాఠం, పోరాటం నేర్పిన గురువు చేగువేరా.ఏర్నెస్టో "చే" గువేరా ఒక అర్జెంటీనా మార్క్సిస్ట్ విప్లవకారుడు, వైద్యుడు, రచయిత, గెరిల్లా నాయకుడు, సైనిక సిద్ధాంతవేత్త, క్యూబా విప్లవంలో ప్రముఖ వ్యక్తి. 1928లో జన్మించిన గువేరా, యువ వయసులోనే లాటిన్ అమెరికా అంతటా పర్యటించి, అక్కడి దేశాలలో ఉన్న అసమానతలు, పేదరికం చూసి కదిలిపోయాడు. లాటిన్ అమెరికా అంతా పర్యటించి, అక్కడి దారిథ్యం అసమానతులను చూసి చలించిపోయాడు. ఈ అనుభవాలు అతనిలో విప్లవ భావాలను రగిలించాయి. ఈ ఆర్థిక అసమానతులకు, ఏక స్వామియే పెట్టుబడిదారీ వ్యవస్థకు, నూతన వలసవాదానికి, సామ్రాజ్యవాదానికి ఒకే ఒక్క పరిష్కారం అది ప్రపంచ విప్లవమని భావించి క్యూబా విప్లవ ఉద్యమ నాయకుడుగా ఉదయించాడు చేగువేరా.గువేరా తన వైద్య విద్యను వదిలి, క్యూబాలో ఫిడేల్ కాస్ట్రో నేతృత్వంలోని విప్లవంలో పాల్గొన్నాడు. ఈ విప్లవం విజయవంతమై, 1959లో క్యూబాలో కమ్యూనిస్ట్ ప్రభుత్వం స్థాపనకు దారితీసింది. గువేరా కొత్త ప్రభుత్వంలో పలు ఉన్నత పదవులు నిర్వహించాడు, వీటిలో పరిశ్రమల మంత్రి, నేషనల్ బ్యాంక్ అధ్యక్షుడు, సైనిక నాయకుడు కూడా ఉన్నారు.క్యూబా విప్లవం తరువాత, చేగువేరా లాటిన్ అమెరికా, ఆఫ్రికాలోని ఇతర దేశాలలో విప్లవాలను ప్రేరేపించడానికి ప్రయత్నించాడు. 1965లో అతను బొలీవియాకు వెళ్లి అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా గెరిల్లా యుద్ధం ప్రారంభించాడు. కాంగో డెమొక్రటిక్ రిపబ్లిక్ లో తిరుగుబాటుకు న్యాయకత్వం వహించడానికి బయలుదేరాడు. అక్కడ అతని ప్రయత్నం విఫలమైంది. కానీ 1967లో బొలీవియా సైనిక దళాలకు చిక్కి, కాల్చి చంపబడ్డాడు. చేగువేరా ఒక వైద్యుడు, కానీ తన వృత్తిని వదిలి ప్రపంచలో వివిధ దేశాలలో విప్లవాలకి నాంది పలికి అతను క్యూబా విప్లవంలో ఒక ప్రధాన నాయకుడుగా ఎదిగి లాటిన్ అమెరికా ఆఫ్రికాలోని ఇతర దేశాలలో విప్లవాలను ప్రేరేపించడానికి ప్రయత్నించాడు. అతను ప్రపంచవ్యాప్తంగా విప్లవం న్యాయం సామాజిక న్యాయం యొక్క చిహ్నంగా మారాడు.



చేగువేరా మరణం తరువాత, అతను ప్రపంచవ్యాప్తంగా ఒక చిహ్నంగా మారాడు. అతని చిత్రం, ముఖ్యంగా అతని బెరెట్ ధరించిన చిత్రం, ప్రపంచ వ్యాప్తంగా విప్లవం, న్యాయం, సామాజిక న్యాయం యొక్క చిహ్నంగా మారింది. అతని జీవితం, ఆలోచనలు ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా అనేక మందిని ప్రేరేపిస్తూనే ఉన్నాయి. చేగువేరా ఒక సంక్లిష్టమైన మరియు వివాదాస్పదమైన వ్యక్తి, అతని జీవితం మరియు వారసత్వం గురించి చాలా చర్చ జరిగింది. అతని అభిమానులు అతని ధైర్యవంతుడు, నిబద్ధత కలిగిన విప్లవకారుడుగా చూపిస్తారు. అయితే అతనే విమర్శకులు అతన్ని నియంత ఆత్మకుడిగా చెప్తారు. ఏమైనాప్పటికీ చేగువేరా చిత్రం ఒక ప్రపంచ వ్యాప్త చిహ్నంగా మారింది. స్వేచ్ఛ సామాజిక న్యాయం కోసం పోరాడే వారికి అతను ఒక స్ఫూర్తిగా నిలిచాడు. అతని చిత్రం టీ షర్ట్ లు, పోస్టర్లు, కళాకృతులపై ముద్రించబడింది, మరియు ప్రపంచవ్యాప్తంగా అనేక నగరాల్లో అతని విగ్రహాలు ఉన్నాయి. చేగువేరా అంతర్జాతీయ విప్లవకారుడు సామ్రాజ్యవాదం మరియు దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన ప్రపంచ ప్రచార నాయకుడు. క్యూబా విప్లవాన్ని ఇతర దేశాలకు ఒక నమూనాగా చూపి ప్రపంచవ్యాప్తంగా విప్లవాలకు నాంది పలికాడు.

21వ శతాబ్దంలో కూడా అనేక దేశాలలో యువ నాయకులకు స్ఫూర్తిగా నిలిచాడు. 2024 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఏర్పాట్లు భారతదేశంలో కూటమి ప్రభుత్వ ఏర్పాటు కీలకపాత్ర వహించిన ప్రజా పోరాట నాయకుడైన పవన్ కళ్యాణ్ కూడా చేగువేరాని ఆదర్శంగా తీసుకొని ప్రజల తరఫున పోరాటం చేస్తూ నూతన ప్రభుత్వ ఆవిర్భావంలో తనదైన పాత్ర పోషించాడు అంటే దానికి కారణం చేగువేరాస్ఫూర్తిగా చెప్పవచ్చు. నేడు యువత చేగువేరా మాదిరిగా ధైర్యంగా ముందుకు సాగాలి అన్యాయాలను అంతం చేసి సమానత్వ సాధనపై ప్రయాణం చేయాలి. ప్రపంచ యువత మేల్కొనాలి వ్యసనాలకు బానిస కాకుండా వారి జీవితాలను బాగు చేసుకుంటూ ప్రపంచ అభివృద్ధిలో భాగస్తులు కావాలి అంటే చేగువేరా లాంటి విప్లవకారుల జీవితాలను అధ్యయనం చేసి వారిని ఆదర్శంగా తీసుకుని వారి బాటలో నడిచి యువత వారి జీవితాలను బాగు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రపంచ యువతకు స్ఫూర్తిగా నిలిచిన చేగువేరా కి విప్లవ వందనాలు.

పూసపాటి వేదాద్రి
కవి, సాహితీ విశ్లేషకులు
+91 99121 97694

